# వార్డు వలంటీర్ల విద్యార్హత డిగ్రీ నుంచి ఇంటర్మీడియట్‌కు తగ్గింపు

## దరఖాస్తుల గడువు 10వ తేదీ వరకు పొడిగింపు

**సాక్షి, అమరావతి:** వార్డు వలంటీర్ల విద్యార్హతను డిగ్రీ నుంచి ఇంటర్మీడియట్‌కు తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించారు. గ్రామ, గిరిజన ప్రాంతాల్లో వలంటీర్లకు దరఖాస్తులు పెద్ద ఎత్తున వచ్చినప్పటికీ వార్డు వలంటీర్ల పోస్టులకు 1:1 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. పోటీ తత్వం పెంచేందుకు వార్డు వలంటీర్ల పోస్టులకు విద్యార్హతను తగ్గిస్తూ, గడువును కూడా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. తిరస్కరణకు గురైన దరఖాస్తుదారులు సర్టిఫికెట్లను స్కాన్ చేసి మళ్లీ అప్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించామని ఉన్నతాధికారులకు తెలిపారు. గ్రామ, గిరిజన ప్రాంతాల్లో వలంటీర్లకు దరఖాస్తులు ఎక్కువ వచ్చినందున తొలుత గ్రామ, గిరిజన ప్రాంతాల్లో వలంటీర్ల నియామకాలను పూర్తి చేయాల్సిందిగా సీఎం  అధికారులను ఆదేశించారు.

# వార్డు వలంటీర్ల నియామకాలపై స్పష్టత

**సాక్షి, అమరావతి:** పట్టణాల్లోని వార్డు వలంటీర్ల నియామకాల్లో నెలకొన్న అస్పష్టతను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం శుక్రవారం కొత్తగా ఉత్తర్వులిచ్చింది. వీరి నియామకాలకు మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. బహుళ అంతస్తుల భవనాలు, అపార్టుమెంట్లు ఉన్న ప్రాంతాల్లో 100 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించాలని, ఇతర ప్రాంతాల్లో 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించాలని నిర్ణయం తీసుకుంది.